ప్రజారోగ్యానికి పెద్దపీట



ఈసీజీ తీస్తున్న విధానాన్ని పరిశీలిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



మోనింగివారి వీధిలో కార్పొరేట్ స్థాయిలో నిర్మించిన వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రం

- రూ.1.95 కోట్లతో వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు
- 64 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి 172 రకాల మందులు పంపిణీ
- పట్టణ వాసులకు అందుబాటులోకి మెరుగైన వైద్య సేవలు

ఆమదాలవలస: ప్రజారోగ్యానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఆమదాలవలస మున్సిపాలిటీలోని 23 వార్డుల ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యసేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు స్పీకర్ తమ్మినేని సీతారాం చొరవ తీసుకున్నారు. ప్రభుత్వ నిధులు రూ.1.95 కోట్లతో మెట్టక్కివలస ప్రాంతంలో, మోనింగివారి వీధిలో డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నిర్మించారు. ఈ రెండు అర్బన్ సెంటర్లలో ఇద్దరు వైద్యులు, 13 మంది సిబ్బంది పని చేస్తున్నారు. 11 మంది ఏఎన్ఎంలు, 23 మంది ఆశ వర్కర్లు విధులు నిర్వహిస్తున్నారు. బీపీ, సుగర్, లివర్, కిడ్నీ, కొలస్ట్రాల్, ఈసీజీ, గైనిక్, మలేరియా, టైఫాయిడ్, డెంగి, సీబీసీతోపాటు మొత్తం 64 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలను అధునాతనమైన పరికరాలతో నిర్వహిస్తున్నారు. 172 రకాల మందులు ఉచితంగా అందిస్తున్నారు.



వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందిస్తున్న వైద్యుడు

ఆర్థిక భారం తగ్గింది



నేను సుగర్ వ్యాధితో గత కొన్నేళ్లుగా బాధపడుతున్నాను. నిత్యం మందులు వినియోగిస్తూనే ఆరోగ్యం కాపాడుకుంటున్నాను. గతంలో మందులు కొనుగోలుకు, సుగర్ పరీక్షలకు ఇందిపడేవాడిని. ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ఆరోగ్య కేంద్రాల ద్వారా ఉచితంగా సుగర్ పరీక్షలు చేయించుకుంటున్నాను.మందులు కూడా ఉచితంగా అందిస్తున్నారు. ఆర్థిక భారం తగ్గింది.

– లబ్బ పాపారావు, లక్ష్మిడిపేట, ఆమదాలవలస మున్సిపాలిటీ

బతుకుపై ఆశ కలిగింది



నేను గత కొన్నేళ్లుగా బీపీ, గుండె సంధిత వ్యాధితో బాధపడుతున్నాను. నా భార్య, పిల్లలు గ్రామంలో అప్పులు చేసి వైద్యం అందించేవారు. ఆర్థిక స్తోమతలేక నేనిక బతకలేనని నిర్ధారించుకున్నాను. ఇంతలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చింది. ఆస్పత్రిలో అన్ని రకాల వ్యాధులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందిస్తున్నారు. నేను ప్రతీ 15 రోజులకు ఒకసారి వచ్చి పరీక్షలు చేయించుకుంటున్నాను. నాకు ఇంకా బతకాలనే ఆశ కలిగింది. పేదలను ఆదుకునే సీఎం జగన్ మళ్లీ వస్తే బాగుంటుంది.

– ఎ.రామారావు, కృష్ణాపురం, ఆమదాలవలస మున్సిపాలిటీ

స్వయం ఉపాధి శిక్షణతో ఆదాయం

కొత్తూరు: స్వయం ఉపాధి యూనిట్ల నిర్వహణపై శిక్షణ పొందడం ద్వారా ఆదాయం పొందవచ్చని విశ్వ ప్రగతి సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ఎం.భీష్మ, ఏరియా కోఆర్డినేటర్ బొత్స జయకుమారి అన్నారు. కొత్తూరులోని ఓ చర్చిలో నిర్వహించిన స్వయం ఉపాధి శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి.

యువతీయువకులకు ఆదాయ మార్గాల కోసం స్వయం ఉపాధి యూనిట్లపై శిక్షణ ఇస్తున్నట్లు భీష్మ, జయకుమారి తెలిపారు. రెండు రోజులపాటు ఫినాయిల్, నీలిరంగుతోపాటు పలు రకాల ఆయుర్వేద వస్తువుల తయారీపై శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. శిక్షణ పొందిన యువతకు బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తాయన్నారు. ప్రభుత్వ రాయితీలు పొందవచ్చన్నారు. అప్పు చేయడం ఆపండి–పొదుపు చేయడం ప్రారంభించండి అనే నినాదంతో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.



శిక్షణ పూర్తిచేసుకున్న యువత

రికార్డుల పరిశీలన

ఆమదాలవలస రూరల్: గ్రామ సంఘాల రికార్డులను సక్రమంగా నిర్వహించాలని వెలుగు ఏపీఎం పైడి కూర్మారావు అన్నారు. మండల కేంద్రంలోని వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో శుక్రవారం మండల మహిళా సమాఖ్య రికార్డులను పరిశీలించి, రికార్డుల నిర్వహణ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సంఘాల రుణాలను శతశాతం రికవరీ చేయాలని సూచించారు. సకాలంలో రుణాలు చెల్లించడం వల్ల సంఘాల పురోగాభివృద్ధికి దోహదపడతామన్నారు. సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అందజేస్తుందని, పథకాలతో వ్యాపారాలు చేసి ఆర్థికాభివృద్ధి సాధించేలా గ్రామాల్లో మహిళలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉంటే భవిష్యత్‌లో రుణాలు సులువుగా పొందేందుకు వీలు కలుగుతుందన్నారు. ఈ సమావేశంలో లీగల్ కోఆర్డినేటర్ జానకిరామ్, వీఓఏలు పాల్గొన్నారు.



రికార్డుల నిర్వహణ గురించి సూచనలిస్తున్న ఏపీఎం కూర్మారావు

తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవం



ప్రమాణాలు చేస్తున్న తల్లిదండ్రులు, పిల్లలు

సరుబుజ్జిలి: జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మించిన దైవం మరొకటి లేదని మండల విద్యాశాఖాధికారులు కె.శ్రీనివాసరావు, బాలరాజు తెలిపారు. మండలంలోని రొట్టవలస కేరళ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో హెచ్.హెచ్.ఆశారామ్ బాపూజీ సంస్థ సౌజన్యంతో యోగ వేదాంత సేవా సమితి (శ్రీకాకుళం) వారితో శుక్రవారం తల్లిదండ్రుల పూజా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా తల్లిదండ్రలకు విద్యార్థులు పాదపూజ చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ప్రమాణాలు చేయించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ బెవర హరినారాయణ, ప్రిన్సిపాల్ బెవర కృష్ణవేణి పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

సారవకోట: మండలంలోని చిన్నకిట్టాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని కరణం శ్రావ్యను హెచ్ఎం రమేష్, ఉపాధ్యాయులు శుక్రవారం అభినందించారు. గురువారం టెక్కలి ఐతమ్ కళాశాలలో జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. శ్రావ్య రూపొందించిన బిన్ ఫ్రీ కిచెన్ ఇన్ హోం అనే సైన్స్ ప్రాజెక్టు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయింది. ప్రతీ విద్యార్థి శ్రావ్యను ఆదర్శంగా తీసుకుని పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు.



విద్యార్థినిని అభినందిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

ఇంటివద్దకే వైద్య సేవలు

మెళియాపుట్టి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ.. మారుమూల పల్లెల్లో.. గిరిశిఖర గ్రామాల్లో సైతం ఇళ్ల వద్దకే వెళ్లి వైద్యసేవలు అందిస్తున్నట్లు మెళియాపుట్టి పీహెచ్‌సీ వైద్యులు గ్రీష్మ అన్నారు. ఇల్లాయిపురం సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సచివాలయం పరిధిలోని పలు గిరిజన గ్రామాలకు చెందిన 410 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రభుత్వం స్పెషలిస్ట్ వైద్యులతో అందిస్తున్న సేవల ద్వారా ప్రజారోగ్యానికి భరోసా లభిస్తుందన్నారు. గైనకాలజిస్ట్ భవ్య, జనరల్ మెడిసిన్ నాగార్జున, పలువురు పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ఆరోగ్య సురక్ష శిబిరంలో పాల్గొన్న వైద్య సిబ్బంది

నేడు వలంటీర్లకు వందనం

నరసన్నపేట: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం సాయంత్రం 3 గంటలకు వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రూ.12.50 కోట్లతో నిర్మించిన భవనాలను ప్రారంభిస్తారని తెలిపారు. సేవా వజ్ర, సేవా రత్న పొందిన వలంటీర్లకు సత్కారం ఉంటుందన్నారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

గురుకుల పాఠశాల తనిఖీ



ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న బాలాజీ

పాతపట్నం: పదో తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సాంఘిక సంక్షేమ గురుకుల జిల్లా సమన్వాధికారి ఎన్.బాలాజీ అన్నారు. మండలంలోని ప్రహరాజపాలెంలో ఉన్న డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను శుక్రవారం తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని, విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లోనవ్వకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసేలా ఉపాధ్యాయులందరూ కృషి చేయాలన్నారు. చదువులో వెనకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రిన్సిపాల్ ఆర్.వి.కృష్ణతార, వైస్ ప్రిన్సిపాల్ వి.అర్చన, కె.రామ్మూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ



చిన్నారితో మాట్లాడుతున్న తహసీల్దార్

సారవకోట: అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను పూర్తిస్థాయిలో అందించాలని తహసీల్దార్ భాగ్యవతి సూచించారు. చీడిపూడి–2 అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. అంగన్‌వాడీ కార్యకర్త శాంతమ్మకు పలు సలహాలు, సూచనలిచ్చారు. విద్యా ప్రమాణాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. హెచ్ఎం పాటోజు శ్రీనివాసరావు ఉన్నారు.

శత శాతం ఫలితాలు సాధించాలి



మాట్లాడుతున్న ఎంఈఓ రాంబాబు

హిరమండలం: పదో తరగతి పరీక్షల్లో శత శాతం ఫలితాలను సాధించేందుకు కృషి చేయాలని హిరమండలం ఎంఈఓ రాంబాబు అన్నారు. మండలంలోని అవలంగి జెడ్పీ ఉన్నత పాఠశాలను శుక్రవారం పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. జిల్లాలో ఉత్తమ ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభం

నరసన్నపేట: ఉర్లాంలో విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో గల వేంకటేశ్వరాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. సర్పంచ్ పోలాకి నర్సింహమూర్తి ప్రతిష్ట మహోత్సవాలను ప్రారంభించారు. తిరుమల తిరుపతి దేవస్థానం (శ్రీవారి ట్రస్టు), సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ట ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. దేవాతా మూర్తులకు పూర్ణకుంభం, కలశాలతో అభిషేకాలు నిర్వహించారు. ఆదివారం విగ్రహ ప్రతిష్ట ఉంటుందని చామర్తి శ్రీనివాసాచార్యులు తెలిపారు. ఆలయ కమిటీ ప్రతినిధులు సతివాడ రామినాయుడు, ఉర్లాం పార్వతీశం, సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధి బార్ల వేణు గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహిస్తున్న అర్చకులు

440 గ్రామాలకు తాగునీరు అందిస్తాం



స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి, అధికారులు

- 19న రూ.265 కోట్లతో తాగునీటి పథకానికి శంకుస్థాపన
- రెవెన్యూ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించిన పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని 440 గ్రామాల ప్రజలకు తాగునీరు అందించేందుకు రూ.265 కోట్లతో మెగా తాగునీటి పథకాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంజూరు చేశారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. కాగువాడ సమీపంలోని చంద్రయ్యకాలనీ వద్ద తాగునీటి పథకానికి రెవెన్యూ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి శుక్రవారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మెగా తాగునీటి పథకం పనులకు ఈ నెల 19వ తేదీన శంకుస్థాపన చేస్తామన్నారు.

ఐదు మండలాల్లోనూ తాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. మెగా తాగునీటి పథకం పూర్తయితే నియోజకవర్గంలో తాగునీటి సమస్య ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి శ్రావణ్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ జి.మధుసూదనరావు, జేఈ ముఖేష్, ఇన్‌చార్జి తహసీల్దార్ బి.ప్రసాదరావు, ఎంపీపీ దొర సావిత్రమ్మ, పాతపట్నం, మెళియాపుట్టి సచివాలయ మండల కన్వీనర్లు వై.సూర్యం, జయమునిరావు, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్లు కె.అర్జునుడు, ఎం.తాతయ్య, ఎంఎస్ఎంఎస్ డైరెక్టర్ వెంకటరమణ, వీవర్స్ జిల్లా అధ్యక్షుడు మంచు చంద్రయ్య, పార్టీ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు జి.అప్పన్న, మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఎం.గణపతి, కార్యదర్శి జి.రాము, నాయకులు ఎం.రామకృష్ణ, ఎం.పార్వతీశం, మురళీ అప్పో, పార్వతీశం, ప్రహల్లాద పుల్లయ్, జక్కర ఉమ, నల్లి రాజారావు, రమణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఘనంగా రథసప్తమి వేడుకలు

రథసప్తమి సందర్భంగా శుక్రవారం సూర్యనారాయణస్వామిఆలయాలతో పాటు ఆలయాలు భక్తులతో కళకళలాడాయి. వేకువ జామునే ఆలయాల వద్దకు చేరుకుని సూర్యదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూర్యోదయ సమయాన సూర్య నమస్కారాలు చేశారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



సరుబుజ్జిలి: పురుషోత్తపురంలో సూర్యదేవునికి క్షీరాభిషేకం చేస్తున్న అర్చకులు



నరసన్నపేట: సూర్యనారాయణస్వామి ఆలయంలో క్యూలో ఉన్న భక్తులు



పాతపట్నం: వేంకటేశ్వరాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



పాతపట్నం: వేంకటేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



కొత్తూరు: సూర్యునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మహిళలు

ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

నరసన్నపేట: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పరిశీలించి, తక్కువ సామర్థ్యం ఉన్న విద్యార్థులపై పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నరసన్నపేట ఎంఈఓలు యూ.శాంతారావు, పేడాడ దాలినాయుడు అన్నారు.

లిప్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నరసన్నపేట పంచాయతీ పరిధిలోని మూడు ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. ఆరు నుంచి 8వ తరగతి విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలను పరీక్షించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన వంటలను తనిఖీ చేశారు.

క్లుప్తంగా

మట్టి పరీక్షలతో మేలు



అవగాహన కల్పిస్తున్న ఎస్టీఎల్ అధికారులు

సరుబుజ్జిలి: మట్టి నమూనాలు సేకరించడం వల్ల సేద్యానికి అనువైన పరిస్థితులను అంచనా వేయవచ్చని ఆత్మ పీడీ త్రినాథస్వామి తెలిపారు. మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వెన్నెలవలస జవహర్ నవోదయ విద్యాలయం విద్యార్థులకు మట్టి నమూనాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ముందుగా క్షేత్రస్థాయిలో మట్టి నమూనాలు సేకరించే విధానం గురించి వివరించారు. జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ పరశురామయ్య, సోయల్ టెస్టింగ్ (ఎస్టీఎల్) ఏడీ జి.సత్యవతి, ఏఓ బొడ్డేపల్లి పద్మనాభం, ఏఈఓ తమ్మినేని రాము పాల్గొన్నారు.

డాక్టరేట్ ప్రదానం



డాక్టరేట్‌ను అందుకుంటున్న బొడ్డేపల్లి సంజీవరావు

పొందూరు: మండలంలోని తుంగపేట గ్రామానికి చెందిన బొడ్డేపల్లి సంజీవరావు ఏయూలో డాక్టరేట్(పీహెచ్‌డీ)ను పూర్తి చేశారు. ఈ మేరకు పీహెచ్‌డీ పట్టాను ఏయూ వీసీ ప్రసాద్‌రెడ్డి శుక్రవారం అందజేశారు. 'మాధ్యమిక పాఠశాలల ఉపాధ్యాయులకు అవగాహన కోసం సాంకేతిక పరిజ్ఞానం – పాఠశాల ప్రణాళికకు అనుసంధానంపై అధ్యయనం' చేశారు. ఏయూలో డిగ్రీ, పీజీ, ఎంఈడీ, ఎంఫిల్ పూర్తిచేశారు. సంజీవరావును గ్రామస్తులు అభినందించారు.

సమస్యలు పరిష్కరించాలి



నిరసన తెలియజేస్తున్న కాంట్రాక్టు కార్మికులు

ఆమదాలవలస: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో ఏఆర్ఏస్‌లు, ఆర్ఏఆర్ఎస్‌లు, కృషివిజ్ఞాన కేంద్రాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం అధ్యక్షురాలు ఎన్.సీతాలక్ష్మి కోరారు. ఆమదాలవలసలో వ్యవసాయ పరిశోధన కేంద్రం ఆవరణలో కాంట్రాక్టు కార్మికులు శుక్రవారం నిరసన చేపట్టారు. ఏఎస్‌జీఆర్ఏయూ పరిధిలోని రీసెర్చ్ స్టేషన్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వివరాలను రీసెర్చ్ స్టేషన్లలో నమోదు చేయాలని, ఆ పరిధిలో చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను, ఓట్‌సోర్సింగ్ కార్పొరేషన్‌లో చేర్చాలని కోరారు. సంవత్సరం మొత్తం పని దినాలు కల్పించాలన్నారు. స్వీపర్, అటెండర్ పోస్టుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. యూనియన్ నాయకులు ఎ.యుగంధర్, పి.త్రివేణి, డి.హారిక, బి.చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం



వెంకటేశ్వరస్వామి కల్యాణాన్ని నిర్వహిస్తున్న భక్తులు

ఎల్.ఎన్.పేట: మండలంలోని బొర్రంపేట గ్రామం వద్ద కొలువైన వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణం శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తునట్లు ఆలయ అర్చకులు గురుగుబెల్లి రామదాసు తెలిపారు. బొర్రంపేట గ్రామ పెద్దలు, గ్రామస్తులు, పరిసర గ్రామాలకు చెందిన దాతల సహకారంతో భక్తులకు అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు.

శతాధిక వృద్ధురాలి మృతి



పైడి నీలమ్మ (ఫైల్)

పొందూరు: తాడివలస గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు పైడి నీలమ్మ (101) మృతి చెందారు. విశాఖలో ఉంటున్న చిన్న కుమారుడు దగ్గర ఈమె ఉంటున్నారు. రెండు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నీలమ్మ స్వగ్రామం తాడివలసలో శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. నీలమ్మకు కుమారులు గణపతి, రమణ, పాపారావు, కుమార్తెలు కృష్ణవేణి, లక్ష్మీనారాయణ, సావిత్రి, గున్నమ్మ ఉన్నారు.

కనీస వేతనం చెల్లించాలి

పొందూరు: కార్మికులకు, స్కీమ్ వర్కర్లలకు కనీస వేతనం రూ.26 వేలు అమలుచేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ అమ్మన్నాయుడు డిమాండ్ చేశారు. స్థానిక ఏఎంసీ కార్యాలయం బయట కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. సీఐటీయూ పొందూరు మండల కన్వీనర్ అప్పలనాయుడు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.